# డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారిపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

యల్లనూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పెద్దమల్లేపల్లి గ్రామంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మలత ఆధ్వర్యంలో గురువారం డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి ఏవిధంగా చేపట్టాలన్నదానిపై ప్రదర్శన గావించారు. ఇందులో భాగంగా రైతులకు నానో యూరియా యొక్క ఉపయోగాలు, వాటిని వాడుకునే విధానాన్ని తెలియచేశారు. ఇందులో భాగంగా రైతులకు ఉచితంగా 25 ఎకరాల్లో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేయించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, తాడిపత్రి ఏడిఏ రవి, శాస్త్రవేత్తలు ఏఆర్ఎస్ హెడ్ అండ్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త విజయశంకర్‌బాబు, నారాయణస్వామి, భాస్కర్, ఏఒ నరసింహులు, యల్లనూరు ఏఒ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి, పెద్దపప్పూరు ఏఒ మహితకిరణ్, పుట్లూరు ఏఒ కాత్యాయని, ఆత్మ సిబ్బంది, బిటిఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఏటిఎం హిమబిందు, విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గంగాభవాని దేవాలయం నూతన పాలకమండలి ఏర్పాటు



ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీగంగాభవాని దేవాలయం నూతన పాలకమండలి గురువారం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూర్‌స్వామి, ఆలయ కార్య నిర్వహణ అధికారి సి.రామాంజనేయులు నూతనంగా నియమింపబడిన పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి ఆలయ పాలక మండలి చైర్మన్‌గా గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన వి.రామసుబ్బారెడ్డిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు గంగిరెడ్డి, ఆదినారాయణ, కవిత, అనురాధ, కుల్లాయమ్మ, సాలమ్మ, గంగాదేవిపల్లి జయరాంరెడ్డి, గ్రామ ప్రజలు, అర్చకులు దస్తగిరి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



తాడిపత్రి మండలం ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింస్వామి ప్రాకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చానసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ చిన్నారుల కట్టెల కోలాట బృందం వారిచే ఏర్పాటు చేసిన చేతి కట్టెల కోలాటం ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# జిల్లాకు 699.6 మెట్రిక్ టన్నుల ఎరువులు

- ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్

అనంతపురంరూరల్,సెప్టెంబర్ 03 ప్రభాతవార్త



యూరియా, ఎరువుల స్టాకును పరిశీలిస్తున్న దృశ్యం

అనంత జిల్లాకు 699.6 మెట్రిక్ టన్నుల ఎరువులు అదే విధంగాఎస్ పీ ఐ సి కంపెనీకి చెందిన యూరియా 756.315 మెట్రిక్ టన్నులు 20:20:0:13 ఎరువు 586మెట్రిక్, టన్నులు 10:26:26, ఎరువు 113.6మెట్రిక్ టన్నులు వచ్చాయని అందులో మార్క్‌ఫెడ్‌కు యూరియా 450 మెట్రీక్ టన్నులు ప్రైవేటు డీలర్లకు యూరియా 306.315 మెట్రిక్ టన్నులు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.

# మల్లాది విష్ణును కలిసిన ఆలమూరు సుబ్బారెడ్డి

అనంతపురంరూరల్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మల్లాది విష్ణుతో ఆలమూరు సుబ్బారెడ్డి

అనంత జిల్లాకు విచ్చేసిన మాజీ ప్రభుత్వ విప్,అయినా మల్లాది విష్ణు ను రూరల్ మండలం ఆలమూరు గ్రామం మాజీ ఎంపీటీసీ, మాజీ అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆలమూరు గురువారం అలెగ్జాండర్ హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి రూరల్ మండలంలోని వివిధ అంశాలను ఆయనకు వివరించి వైఎస్ఆర్సీపి పార్టీలో జరుగుతున్న విషయాలను ముచ్చటించుకున్నారు. వచ్చే ఎన్నికలలో పార్టీ కోసం మరింత కష్టపడి రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్సీపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పాటుపడాలని ఆయన ఆలమూరు సుబ్బారెడ్డి కి తెలియజేశారు.

# భవానిదేవి అలంకారంలో అమ్మవారు

యల్లనూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు గురువారం శ్రీభవానిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

పట్టణంలోని సంజీవనగర్ 5వరోడ్డులో వెలసిన షిరిడిసాయి బాబాను గురువారం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం జె.సి ప్రభాకర్ రెడ్డికి ఆలయ అర్చకులు మారుతి ప్రసాద్‌శర్మ తీర్థప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శ్రీషిరిడిసాయినాథుని చిత్రపటాన్ని పల్లకిలో వుంచి పల్లకిసేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# మాజీ సిఎం జగన్‌ను కలిసిన వైసిపి మండల కన్వీనర్



వైఎస్ జగన్‌ను కలిసిన శైలజానాథ్, మండల కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి

పుట్లూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో వైకాపా శింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్‌తో పాటు వైకాపా పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్లూరు మండలంలో పార్టీ యొక్క స్థితి గతుల గురించి, అలాగే పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది. పుట్లూరు మండల వైకాపా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పులుకుంటపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్



స్టాళ్లను ఏర్పాటు చేసిన దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పులుకుంటపల్లి సచివాలయంలో గురువారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి మహిళ ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు, కిషోర బాలికలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం మహిళలు, కిషోర బాలికలకు రక్త పరీక్షలు, బిపి, షుగర్, కాన్సర్ స్క్రీనింగ్, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, రక్తహీనత, స్త్రీ యొక్క ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి సిబ్బంది పౌష్టికాహారానికి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మునెప్ప, సిహెచ్‌ఓ ఫక్రుద్దీన్, హెల్త్ సూపర్ వైజర్లు ఇర్ఫాన్‌బాషా, ఎంఎల్‌హెచ్‌పిలు కార్తీక్‌రెడ్డి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి కార్యకర్తలు అశ్వణమ్మ, అరుణజ్యోతి,నిర్మల సునీతా, రానెమ్మ, బేబీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టం సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న సిఐటీయు నాయకులు

కదిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కార్మిక చట్టం సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి టవర్‌క్లాక్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 13 గంటల పని విధానాన్ని రద్దు చేసి 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, పెట్టుబడి దారులకు, కార్పోరేట్ సంస్థలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం కొమ్ముకాస్తూ కార్మిక శ్రమను దోచుకునేందుకు 10 నుంచి 13 గంటలు పని చేయాలని నిబంధనలు పెట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరో అడుగు ముందుకు వేసి మంత్రి వర్గంలో, శాసనసభ సమావేశాల్లో నిర్ణయం చేయడం అన్యాయం అన్నారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బత్తల సాంసబశివ, జగన్‌మోహన్, రామ్మోహన్, బాబ్‌జాన్, మున్సిపల్ కార్మికులు తిరుపాల్‌రాజు, కృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మిదేవి అలంకారంలో శ్రీకన్యకాపరమేశ్వరి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణం వెంయిన్ బజార్‌లోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీకన్యకావరమేశ్వరిదేవి గురువారం శ్రీగజలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు దుర్గాప్రసాద్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీగజలక్ష్మిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, వైస్ ప్రెసిడెంట్ వంకదారి రాజా, ట్రెజరర్ కుప్పం రత్నమయ్య, జాయింట్ సెక్రెటరీ భూమా సుబ్రహ్మణ్యం, ప్రతాప్, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కదిరి లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్



రహదారులు శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

స్వచ్ఛ కదిరి లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్ పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలో స్వచ్ఛహిత రాష్ట్ర డ ఐరెక్టర్ పర్వీన్ భాను మున్సిపల్ అధికారులతో కలిసి దేవాలయం వీధిలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపలప్ చైర్మన్, అధికారులు రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పెద్ద పీట వేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మొక్కలు నాటి, పెంచి పర్యవరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకుంటే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, టిడిపి నాయకులు బాహుద్దీన్, సిరి బాబయ్య, కిష్టప్ప, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దీన్‌దయాల్ జయంతి వేడుకలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బిజేపి నాయకులు

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ ఇడగుట్ట వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరాంజి మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 1916న ఉత్తరప్రదేశ్‌లోని మదరకు సమీపాన ఉన్న చంద్రబాన్ గ్రామంలో జన్మించారన్నారు. భారతదేశం స్వతంత్ర, స్వావలంబన దేశం ఉండాలని అకాంక్షించేవారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, కిష్టప్ప, అశ్వర్థప్ప, బిజేవైఎం నరేష్, నాగప్ప పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

కూటమి ప్రభుత్వం కొత్తగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు గురువారం అధికారులు, కూటమి పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కొండకమర్లలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సంగాల శ్రీనివాసులు, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్‌లు ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టి అక్రమాలను చెక్‌పెట్టనున్నారన్నారు. కార్యక్రమంలో డీలర్లు గంగాద్రి, షమూన్, పంచాయితీ కార్యదర్శి మద్దిలేటిరెడ్డి, హైదర్‌వలి, డిజే రమణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# మెట్లపై నుంచి క్రిందికి పడి వ్యక్తి మృతి

తలుపుల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



రవీంద్ర (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని ఓబుల్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన రవీంద్ర (34) ప్రమాదవశాత్తు మెట్ల పైనుంచి కిందికి పడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. బంధువులు అందించిన వివరాల మేరకు 24వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో మిద్దపైకి ఎక్కుతుండగా కాలుజారి కిందపడి తలకు తీవ్ర గాయం కావడంతో హుటాహుటిన తిరుపతికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య రెండు సంవత్సరాల బాలుడు, ప్రస్తుతం గర్భవతిగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. గ్రామంలో బంధువులలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు.

# వ్యవసాయ శాఖ సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధంచ వచ్చు

- జొన్నపంట పరిశీలించిన జెడిఏ రామునాయక్



జొన్న పంటను పరిశీలిస్తున్న జెడిఎ రామునాయక్, ఏడిఏ

కదిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వ్యవసాయ అధికారుల సలహాలు, సచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధజంచ వచ్చని, సత్యసాయి జ ఇల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. సూపర్ చెక్‌లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి రామునాయక్ గురువారం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల, రైతు చిన్న సిద్ధప్పగారి శంకర్ పొలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు ఇప్పటి వరకు ఏఏ మందులు వాడారు, ఎంత వరకు ఖర్చు చేశారు, వ్యవసాయ అధికారులు ఏఏ సూచనలు ఇచ్చారన్నదానిపై ఆరాతీశారు. అనంతరం ఈ పంట నమోదు చేసి అలాగే, ముత్యాల చెరువులోని తిరుపాల్ పొలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి దిగుబడి వివరాలను గురించి రైతుతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సనావుల్లా, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, ఏఈఓ వెంకటరమణారెడ్డి, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు శ్రీమహాగణపతి విగ్రహప్రతిష్ఠ

అమడగూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం శ్రీమహాగణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తమరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీమహాగణపతి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు.

# అక్టోబర్ 15లోపు ఈ పంట నమోదు పూర్తి చేయాలి

- మీడియా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రామునాయక్

కదిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి రామునాయక్

అక్టోబర్ 15లోపు పంట సాగు చేసిన, చేయని భూములను ఈ పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయా సహాయ సంచాలకులు రామునాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ ఏడిఏ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కదిరి డివిజన్‌లో ఇప్పటికే 10,35,68.04 ఎకరాల్లో ఈ పంట నమోదు చేశారని, డివిజన్ వ్యాప్తంగా 4.56లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు చేయాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయాలని ప్రతిపాదనలు పంపామని, 64 హెక్టార్లకు నివేదికలు పంపామన్నారు. ఇందులో 13,750ఉలవలు, 3వేల హెక్టార్లలో 600 క్వింటాళ్లు, అలసందలు 4వేల హెక్టార్లలో 800, జొన్న 2వేలహెక్టార్లలో 200 క్వింటాళ్లకు ప్రతిపాదనలు పంపామని ప్రభ/త్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే జిల్లా వ్యాప్తంగా ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,51,824 హెక్టార్లలో వేరుశనగ సాగు చేయాల్సి ఉండగా, ఈ ఏడాది కేవలం 45,829 హెక్టార్లలో మాత్రమే సాగు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పంట నమోదులో వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అక్టోబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ సనావుల్లా, స్థానిక వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని 29వ చౌక ధాన్యపు డీలర్లు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, జెఎస్‌డబ్ల్యు సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు, డీలర్లు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులను అతి జాగ్రత్తగా వుంచుకోవాలని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేశారని సూచించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ప్రతి నెలా ఈ కార్డును వినియోగించుకుని రేషన్ పొందాలని వారు సూచించారు.

# ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

తనకల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తనకల్లు మండలం కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిలో గురువారం ఫార్మసిస్ట్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొబిన, డాక్టర్ భాస్కర్‌నాయక్, సూపరింటెండెంట్ భాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, హెడ్ భారతి. రాధ, వసంత, ఫార్మసిస్టులు, సిస్టర్స్, ఆసుపత్రి సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్, 108 సిబ్బంది ముస్తఫా, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రాచానపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు



వైద్య శిబిరం సందర్భంగా సిబ్బందికి అన్నం వడ్డిస్తున్న నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లిగ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించి, ఈ కార్యక్రమంలో సచివాలయాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని బాలింతలు గర్భవతులు, ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు అందించడం జరిగిందని, ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలతోపాటు క్లాత్ మిత్రులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య అధికారులు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన సిబ్బందికి గ్రామ కమిటీ నాయకులు,అధ్యక్షులు మంజునాథ్, యాదవ సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులునాగరాజు,పద్మశాలి సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రి స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఫీ, వీరేష్, వెంకట్, రాజా, మహేష్, దస్తగిరి భోజనం ఏర్పాటు చేసి వారికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలోఆరోగ్యసిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలుహెల్పర్స్,పంచాయతీ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఆకుతోటపల్లి లో ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న గ్రేడ్ 3 పంచాయతి కార్యదర్శి మల్లికార్జున

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లిపంచాయతీలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవ డం జరుగుతుందని గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుతోటపల్లి పంచాయతీలో నివసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదు తో పాటు పేర్లు, షేర్పులు,మార్పుల కోసం ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఈ అవకాశం వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీసుకోవడం జరగడంతోపాటు అనేకమంది వారి అడ్రస్ వేలలో చేర్పులు మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఇలాంటికార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జాబ్ మేళాకు విశేష స్పందన

### -వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం 89 మంది ఎంపిక




జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన కనిపించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో జరిగిన జాబ్ మేళాకు కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ అధ్యక్షత వహించగా ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా ముఖ్య అధికారి పి.వి.ప్రతాప్‌రెడ్డి, 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీలు చదువుకున్న ఉద్యోగార్థులు 117 మంది జాబ్ మేళాకు హాజరుకాగా ఆయా కంపెనీల ప్రతినిధులు వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించి సర్టిఫికేట్లను పరిశీలించిన అనంతపురం 89 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడప్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ

### -నెరమెట్లలో 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్' వైద్య శిబిరం



నెరమెట్ల గ్రామంలో జరిగిన స్వస్త్ నారి-సశక్త్ పరివార్ వైద్య శిబిరంలో కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాయని అందులో భాగంగానే మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాయని వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని నెరమెట్ల ఆరోగ్య ఉపకేంద్రంలో 'స్వస్త్ నారి–సశక్త్ పరివార్ అభియాన్' మహిళల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మంది మహిళలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని, సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ నిత్యం పోషకాహారం భుజించాలని, పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఏదైనా అనారోగ్య సమస్య ఏర్పడితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈసందర్భంగా వివిధరకాల క్యాన్సర్లపై అవగాహనకల్పించి వాటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ప్రత్యేక వైద్య శిబిరం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన పోషకాహార ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తిప్పారెడ్డి, గురుమూర్తి, బోయ శివ, భీమప్ప, గురుమూర్తి, జగన్నాథ్, ఎస్ఎంసీ ఛైర్మెన్ చితానంద, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీలు భవాణి, హిమబిందు, రూప, భారతి, నాగసురేఖ, హెబ్సిబా, ఏఎన్ఎంలు సలీమాబాను భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ, భవ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపకుల జన్మదిన వేడుకలు

**అగళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



వేడుకల్లో పాల్గొన్న కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్

అగళి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు విక్టోరియా రాణి స్వగ్రామంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ ధీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ హాజరై ధీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రసంగించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం భారతదేశ రాజకీయాలను మార్చి వేసిన ఘనత దివంగత నేత ధీన్ దయాళ్ ఉపాధ్యాయకు దక్కుతుందని, వీరి అడుగు జాడల్లో నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు దొడ్డరంగేగౌడ్, అగళి మండల ప్రధాన కార్యదర్శి టైలర్ మంజునాథ్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

**అగళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న తహశీల్దారు

పాత రేషన్‌కార్డుల స్థానంలో కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడంతోపాటు అర్హత ఉండి రేషన్ కార్డులు లేనివారికి కొత్తగా రేషన్‌కార్డులు ఇస్తున్నారు. మొత్తం డిజిటలైజేషన్ పెట్టి స్మార్ట్ రేషన్‌కార్డులను గురువారం నుంచి మండలంలో పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా ఆర్‌జి హల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్‌కార్డులను తహశీల్దారు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఆర్ఐ చంద్రశేఖర్‌రావు, ఎంపిటిసి చంద్రప్ప, మాజీ ఎంపిటిసి సక్రప్ప, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 శిక్షణ కార్యక్రమం

**వజ్రకరూర్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులకు పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి నిర్వహించారు. పంచాయితీ కార్యాలయాలను ఎ ప్లస్ ఎ బి సి డీ లుగా పంచాయతీలను విభజించి పురోగతి అభివృద్ధి సూచికలో అడిగిన ప్రశ్నకు సరైన సమాధానాలు ఇచ్చి పంచాయతీలను ఎ ప్లస్ లోకి వచ్చిన పంచాయతీలకు ప్రణాళికలను రూపొందించ దానికి సూచికలను ఇవ్వడం జరుగుతుందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అంచనా వేయడానికి, గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఖర్చు చేసే విధానము పనితీరు మౌలిక సదుపాయాలను సక్రమంగా కల్పించడం పైనే అభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. 9 థీమ్‌లలో 450 అంశాలు ఉంటాయన్నారు. వివిధ అంశాలను సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవి, ఎంపీడీవో శివాజీ రెడ్డి, ఏవో మధుకర్, ఎంఈఓ 2 తిమ్మప్ప, హౌసింగ్ ఏఈ చిన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం




మొక్కలు నాటుతున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నిద్ర గట్ట గ్రామంలో మహాత్మ జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కోటి మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు కోరారు. అదే విధంగా నిద్ర గట్ట గ్రామంలో సర్పంచ్ రాధమ్మ లోకేష్ ఆధ్వర్యంలో నిద్రగట్టగ్రామంలో మొక్కలునాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలను నాటారు,ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని తన బాధ్యతలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు ఏపీఓ శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న, య ర్రగుంటప్ప, మాజీ సర్పంచ్ హనుమంత రాయప్ప ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహమ్మారిని జయించాలి - సీసీ హరిదాస్




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం.

**సోమందేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మహిళలు ప్రతిరోజు బలమైన ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు విరివిగా తీసుకుంటే మహిళలు సకల రోగాలకు దూరంగా ఉండాలని సిసి హరిదాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్నేహలత నగర్ లో గురువారం స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు, ప్రభుత్వ వైద్యులు ఓంకార్ ఆధ్వర్యంలో, తెదేపా యువ నాయకులు లప్లీ సతీష్, మన్సూర్ సమక్షంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెదేపా నాయకులు సీసీ హరిదాస్ మాట్లాడుతూ, ప్రతి మహిళ బలమైన ఆహారం తీసుకోవాలని, ప్రతిరోజు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు, అదేవిధంగా మహిళలకు ఇబ్బంది గురిచేసే క్యాన్సర్ మహమ్మారిని జయించాలని, నేటి కాలంలో ప్రతి రోగానికి వైద్యం అందుతుందన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చారని, అదేవిధంగా ప్రతి నారీమని ఆరోగ్యంగా ఉండాలని వారి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాయి అన్నారు, ప్రభుత్వం తరఫున నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితంగా అందించే వైద్య సేవలను మహిళలు వినియోగించుకోవాలన్నారు.

## రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ



లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ దృశ్యం

**సోమందేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని మాగేచెరువు పంచాయతీ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నేడు విదీతి కూటమి నాయకులు అధికారుల ఆధ్వర్యములో రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు మాట్లాడుతూ"విదీతి కూటమి ఆంధ్రప్రదేశ్‌లోని స్మార్ట్ రేషన్ కార్డుల ప్రజలకు ఇవ్వడం వల్లన అనేక ప్రయోజనాలు, పారదర్శకత పెరుగుతాయి. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ సరుకులు పొందవచ్చు అని, అవినీతికి తావులేకుండా, డిజిటల్ ట్రాకింగ్ ఉంటుంది అని అలాగే శీఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లభిస్తాయి అని, అలాగే సచివాలయాల ద్వారా కార్డుల మార్పులు, దిద్దుబాట్లు చేసుకోవచ్చు" అని ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ అభివృధి కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి.ఆంజనేయులు,మండల తహసీల్దార్ మారుతి ప్రసాద్,టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,మాగేచెరువు సర్పంచ్ నరసింహులు,ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సిద్ధలింగప్ప, నీరుగంటి చంద్రశేఖర్, చాలకూరు భానుకీర్తి, చల్లపల్లి రామకృష్ణ సంజీవ్ రెడ్డి,జనసేన నాయకులు నాగరాజు,సింగిల్ విండ్ ప్రెసిడెంట్ పూల వెంకటేష్,చెన్నాపురం అంజి,డీలర్ ఆనంద్,పి నరసింహు మూర్తి,సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున,జులివీ రామాంజినేయులు,జులితి నరసింహ మూర్తి, బీరప్ప,శేషప్ప, ప్రభాకర్,తిమ్మయ్య,మహిళలు పంచాయతీ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

## గుత్తిలో స్వచ్ఛతా హీ సేవ

**గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీలో గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హీ సేవ-2025 మేరకు పలు ప్రభుత్వ విభాగాలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్ దిన్ ఏక్ ఘంటా, ఏక్ సాత్ మేరకు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర బాలికల గురుకుల విద్యాలయంలో శ్రమదానం చేశారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి, ఎక్సైజ్ సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న పీర్ల బావి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా అధికారులు, ఆర్‌పిలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



శుభ్రత చర్యలు చేపట్టిన దృశ్యం

## ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంనకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న కూటమి నాయకులు

**సోమందేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాత వార్త**

మండలంలోని పందిపర్తి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంనకు కూటమి నాయకులు భూమి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్థులు మాట్లాడుతూ "అడిగిన వెంటనే ఓవర్ హెడ్ ట్యాంక్ ను మంజూరు చేసి గ్రామ నీటి సమస్యను శాశ్వతమగ పరిష్కరించిన బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర(ఉప్పర)సంక్షేమ అభివృధికార్పొరేషన్‌ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు,టీడీపి మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, తహసీల్దార్ మారుతి ప్రసాద్, మాగాయ చెరువు పంచాయతీ సర్పంచ్ నరసింహులు,ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు సిద్ధలింగప్ప, నీరుగంటి చంద్రశేఖర్,చాలకూరుభానుకీర్తి,చల్లాపల్లి రామకృష్ణ, సంజీవ్ రెడ్డి,గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,పందిపర్తి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మూర్తి,జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు, సూర్యనారాయణ,రామిరెడ్డి, అనిల్,పంచాయతీ సెక్రటరీ మల్లికార్జున,డీలర్ గంగమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్,డీలర్లు తుమకుంట బాలు, నిమ్మకాయల పరంధమా, జనసేన రహంతుల్లా,తితీ ఆంజనేయులు, కాంట్రాక్టర్ రవికుమార్,గ్రామస్థులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ఒక్క అడుగు సమాజానికి వెయ్యి ప్రయోజనాలు



వజ్రకరూరులో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేస్తున్న అధికారులు

**వజ్రకరూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మండల కేంద్రం, మండలంలోని గడే హోతురు గ్రామంలో గురువారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి గుంతకల్ డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి, హాజరయ్యారు. స్వచ్ఛత వైపు ఒక అడుగు వేస్తే వెయ్యి ప్రయోజనాలు ఉంటాయని ఆమె అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా స్వచ్ఛత హీసేవ కార్యక్రమం నిర్వహించ బడుతుంది, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలలో శుభ్రత పై అవగాహన పెంపొందించడం అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతలో భాగస్వామ్యం కావాలని ప్రేరేపిస్తూ, గ్రామాలు,పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థలు,స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేలా కృషిచేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం,చెత్త నిర్వహణ శ్రమదానం ద్వారా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం దీని ముఖ్య లక్ష్యమన్నారు.,స్వచ్ఛతే సేవ,శుభ్రమైన,ఆరోగ్యకరమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ఇది పునాది అని తెలియజేశారు,అనంతరం మొక్కలు నాటి,స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించి,పారిశుద్ధం కార్మికులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సన్మాన క చేశారు.ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ మోనాలిసా ఎంపీడీవో శివాజీ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, సుభాని రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరు స్వామి, నాగరాజు,సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హేమావతిలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



ఆధార్ సెంటర్ ప్రారంభ దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హేమావతి సచివాలయంలో గురువారం ఆధార్ సేవా కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు,, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షులు రామచంద్రప్ప చేతులు మీదుగా ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు వైకాపా ప్రభుత్వ హయాంలో ఉన్న ఆధార్ సెంటర్ రద్దు పరిచారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఆధార్ సేవా కేంద్రం లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చిందని ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధార్ సేవా కేంద్రాలను ప్రారంభించే నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు, అదే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హేమావతి సచివాలయంలో ఆధార్ కేంద్రం రావడంతో హేమావతి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి పంచాయతీ కన్వీనర్ తిప్పజ క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి బూతు ఇంచార్ శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు మహాలింగప్ప శివన్న ప్రభాకర్ తిమ్మన్న అంజినప్ప మల్లేష్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

**గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు గురువారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లూరి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్‌లో జన్మించిన దీన్ దయాల్ జన సంఘ్ పార్టీలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. మారుమూల గ్రామాలు, కొండ ప్రాంత వాసుల కష్టాలను చూసి ఏకాత్మత మానవతావాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సిద్ధాంతాన్ని అమలు చేస్తూ నిరుపేదలకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, నాయకులు కొలిమి శేకన్న, కొలిమి రామాంజనేయులు, దాసరి శ్రీనివాసులు, నారాయణరెడ్డి, గుర్రం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



దీన్ దయాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

## గొట్లూరు సహకార సంఘం చైర్మన్‌గా మేకల రామాంజనేయులు బాధ్యతలు..

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



చైర్మన్, డైరెక్టర్లను అభినందిస్తున్న తెదేపా నాయకులు

గొట్లూరు సహకార సంఘం చైర్మన్‌గా మేకల రామాంజనేయులు డైరెక్టర్లుగా టి రవికుమార్, గుద్దుటి రామాంజనేయులు బాధ్యతలు చేపట్టారు. గొట్లూరు గ్రామంలో సహకార సంఘం కార్యాలయంలో గురువారం నూతన బాధ్యతలు స్వీకరణకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరై వారిని శాలవాలతో సత్కరించి బొక్కేలను అందజేసి అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం చైర్మన్ డైరెక్టర్లు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మా మీద నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పజెప్పిన అధిష్టానానికి, మంత్రి సత్య కుమార్ కి తెదేపా నియోజవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు, చిలకంమధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని రైతు సోదరులందరికీ అనునిత్యం సేవలందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతూ బాధ్యతలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మహేష్ చౌదరి, సందా రాఘవ, కమతం కాటమయ్య,గొట్లూరు శ్రీనివాసులు,లక్ష్మన్న,విజయ సారథి,బిజెపి అధ్యక్షుడు చంద్ర,ర్నాపురం శీనా, ఏలుకుంట్ల రమణ, రమేష్, రాఘవ రెడ్డి, రాళ్లపల్లి షరీఫ్, పరిసే సుధాకర్, నాగూర్. హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో.... స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**గోరంట్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం.

గోరంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గుమ్మయగారి పల్లి గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం గోరంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి కార్మికులకు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఈ ఓ అర్ డి దేవసహాయం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి,వార్డు సభ్యులు నాగరాజు,రమేష్ కుమార్, అనుమోలు హరి, ప్రకాష్, ఋషబ దేవుడు,లక్ష్మీ నరసు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో పేదలకు వైద్య సేవలు

### బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**తాడిమర్రి సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న హరీష్ బాబు

పేద బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించడమే లక్ష్యంగా రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్ ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో, స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైననియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముందుగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రజలకు లభించే ఆరోగ్య సేవలను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందనిఅందుకే మన మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి గ్రామానికిప్రతి కుటుంబానికి మెరుగైనవైద్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంలో ఆయన మరో ముఖ్య విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్థులకు తాసిల్దార్ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, ప్రజలతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య శిబిరంలో క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. వంటి విభాగాలలో ప్రముఖ వైద్యులు సేవలందించారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ కూచి రామ్మోహన్, గోనుగుంట్ల భూషణ్, సదా, కిరణ్, కేశవ నారాయణ, జగదీశ్వర్ నాయుడు, బిజెపి నాయకులు మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, ఉపాధ్యక్షుడు అను గుత్తి రమణ, ప్రధానకార్యదర్శి భాస్కర్‌నాయుడు, వైస్ఎంపీపీ కృష్ణమనాయుడు, ఏటుకూరినాయుడు, ఆర్వేటి గంగాధర్, దాసరి రామాంజనేయులు, కొంక నాగేంద్ర, ఆదినారాయణ, చంద్ర, గోనుగుంట్ల వెంకట నాయుడు, గొంగటి రమేష్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ నాయుడు, తో పాటు మండలం వైద్య అధికారి గోవర్ధన్ నాయుడు, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సిహెచ్ఓ సుభాషిని, రేణుక, ముబీనా, ఉమాదేవి, అలేఖ్య, సాయి, కీర్తి, ఎంపీహెచ్ఏ జానకిరామ్, ఏఎన్ఎం తులసమ్మ తదితరులు పాల్గొన్నారు,

## దీన్‌దయాల్ జీవితం...దేశం కోసమే అంకితం

### -బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

**గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు జన సంఘ్ వ్యవస్థాపకులు, దేశం కోసం సర్వస్వాన్ని అంకితం చేసిన మహనీయులు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం భరతమాత ముద్దుబిడ్డ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయాలను సిద్ధాంతాలను పాటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్, సింగిల్ విండో డైరెక్టర్ పి.గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, నాగరాజుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, కాచర్ల హరీష్, లక్ష్మీనరసు, శంకర్, వెంకటేష్, పార్వతిబాయి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సౌభాగ్య లక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు

-భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు -భక్తులతో ఆలయాలు కిటకిట, కొనసాగుతున్న హోమాలు







సౌభాగ్యలక్ష్మిగా దర్శనమిచ్చిన పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు, కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చిన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు, ఈశ్వరమ్మ అమ్మవారు, దుర్గాభవాని అమ్మవారు, బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చిన వెలిగొండ భగళాముఖి అమ్మవారు

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ఉరవకొండ మండలంలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 4వ రోజు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ చవితి గురువారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా అమ్మవార్ల దివ్యమంగళ రూపాలను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో స్వయంభూవుగా వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు సౌభాగ్య లక్ష్మిగా దర్శనమిచ్చారు.

ఉరవకొండ పట్టణంలో వెలసిన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు. ఈశ్వరమ్మ అమ్మవారు, దుర్గాభవాని అమ్మవారు, జగదీశ్వరి అమ్మవారు కాత్యాయనిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలసిన భగళాముఖి అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో తెల్లవారుజాము నుండి మూలవిరాట్‌లకు అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు, దేవి హోమాలు కొనసాగగా భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకొని కుంకుమార్చనలు చేయించారు. వివిధ ఆలయాల్లో భక్తులకు అన్నదానం జరుగగా ఆలయ కమిటీలు తీర్థ ప్రసాదాలు అందించాయి.

# వివిధ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..





వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న దుర్గామాత

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణములోని పలు దేవాలయాలలో దుర్గామాత భక్తులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. నాలుగవరోజు చెన్నకేశవస్వామిఆలయంలో వెంకటేశ్వరస్వామి అలంకరణలో దర్శనమిచ్చారు. కొత్తపేటలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు గౌరీదేవిఅలంకరణలో దర్శనమిచ్చారు.దుర్గా మాత ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. షిరిడి సాయి సన్నిధిలో నూతనంగా ప్రతిష్టించిన శివాలయం నందు శ్రీ త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీచంద్రమోళీశ్వర స్వామివారు కాత్యాయనీదేవి అలంకరణలోదర్శనమిచ్చారు. గాంధీ నగర్ లో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. రామ్ నగర్లో శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు మీనాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. .ఈ కార్యక్రమంలో ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు, వివిధ అలంకరణలో అమ్మవారి దర్శనార్థం భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉరవకొండలో 'శ్రమదాన్ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమం

- స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహణ
- చీపుర్లుపట్టి ప్రైవేటు బస్టాండు ఊడ్చి, ప్రతిజ్ఞ చేసిన అధికారులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పట్టణంలో నిర్వహించిన ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో చీపుర్లుపట్టి ప్రైవేటు బస్టాండును శుభ్రం చేస్తున్న అధికారులు

ఉరవకొండ పట్టణంలో గురువారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా 'శ్రమదాన్ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమం జరిగింది. మేజర్ గ్రామ పంచాయతీతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పట్టణంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై పెద్దఎత్తున అవగాహన ప్రదర్శన నిర్వహించి స్థానిక ప్రైవేటు బస్టాండు ఆవరణంలో చీపుర్లు చేతపట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం స్థానిక వ్యాపారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మరుగుదొడ్లను నిర్మించుకొని తప్పకుండా వినియోగించాలని, తినడానికి ముందు, మల విసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరవని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, యుపీఎస్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీశైలం, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, వ్యాపారులు

# అశ్రమంలో మరణించిన వృద్ధుడికి అంత్యక్రియలు

-పాల్గొన్న ఆపద్బాంధవ ట్రస్టు, సామాజిక సేవకులు



ఆశ్రమంలో మరణించిన వ్యక్తికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంలో ఉంటూ మరణించిన ఎం.ఆనంద్ (65) అనే వృద్ధుడికి ఆపద్బాంధవ ట్రస్టు, పలువురు సామాజిక సేవకులు గురువారం హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక కోదండరామస్వామి దేవస్థానంలో ఉంటూ జీవనం సాగిస్తున్న ఆనంద్ గత 20 రోజుల క్రితం ఆలయం శుభ్రం చేస్తున్న సమయంలో కిందపడి వెన్నుముక దెబ్బతినడంతో కదలలేని స్థితికి చేరుకున్నాడు. దీంతో అతని పరిస్థితిని దంత వైద్యులు హర్షవర్ధన్, స్థానికులు ఆపద్బాంధవ ట్రస్టుకు సమాచారం అందించారు. ట్రస్టు సభ్యులు అతన్ని స్థానిక విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంలో చేర్చగా ఆయన గురువారం ఉదయం మరణించారు. దీంతో అతని బంధువుల కోసం ఆరా తీసి వారికి సమాచారం అందించినా వారు స్పందించకపోవడంతో ఆపద్బాంధవ ట్రస్టు స్థానిక సామాజిక సేవకులతో కలిసి స్థానిక వెలిగొండ రస్తాలోని హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళీ, విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం నిర్వాహకులు రాంబాబు, సామాజిక సేవకులు లెనిన్‌బాబు, అనీల్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు నవీన్, భీమేష్, వివేకానంద, అశోక్, నూర్‌భాషా, యశ్వంత్, రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# 12 టన్నుల 600 కేజీల యూరియా దిగుమతి

**అమరాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



నిల్వ చేస్తున్న యూరియా దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి 12 టన్నుల 600 కేజీ యూరియా 280 బ్యాగులు దిగుమతి అయినట్లు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు డిమాండ్కు అనుకూలంగా యూరియా దిగుమతి కావడం అర్హించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరపసముద్రం మంజునాథ్, మీసేవ ఆధార్ సెంటర్ నిర్వాహకులు నిరంజన్, కెంకెర తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భరత్ రెడ్డి మహిళా రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# కాచికుంటలో ఘనంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**అమరాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



అవగాహన కార్యక్రమ దృశ్యం

మండల పరిధిలోని కాచికుంట గ్రామం నందు హేమావతి పిహెచ్సి డాక్టర్ భార్గవ్ అధ్యక్షతన ఘనంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండువరకు జరుగు స్వస్తనారి శశక్త్ పరివార అభియాన్ కార్యక్రమం జయప్రదం చేయుటకు అందరి సహకారం అవసరమని తెలియజేశారు. అలానే స్థానికులకు బిపి మరియు రక్త పరీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఉమాపతి, సిహెచ్వో ఈశ్వరమ్మ, ఏఎన్ఎం పవిత్ర, అంగన్వాడి కార్యకర్తలు, లక్ష్మీదేవి మల్లమ్మ శంకరమ్మ రాధమ్మ సాకమ్మ అన్నపూర్ణమ్మ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్లకు వైద్య సేవలు

**అమరాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పరీక్షల దృశ్యం

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో స్వచ్ఛత ఈ సేవ స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంపీడీవో రామారావు! అధ్యక్షతన డాక్టర్ అంబరీష్ బాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీపర్లగా పనిచేస్తున్నటువంటి వారికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరిగింది. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలోని పనిచేస్తున్నటువంటి అంబాసిడర్లను వారి కుటుంబ సభ్యులకు అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించుకొని ప్రతి ఒక్కరికి వారి ఇండ్లలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు ఒక్కరికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యంగా ఉన్నారా లేరని పరీక్షలను చేయడం జరిగింది. అనారోగ్యంతో ఉన్నటువంటి వారికి పరీక్షించి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు నరేష్ బాబు, ఈరన్న వీర క్రరీ యన,యోగానంద్, రాజేష్ నాగమణి గౌరమ్మ, ఆస్పత్రి సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్ నగదు స్వాధీనం..!

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పేకాట స్థావరంపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

మండల పరిధి లోని గరుడంపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురిపై ఎస్ ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి గురువారం పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి వారి వద్ద నుండి రూ ,14,350 నగదును స్వాధీన పరుచుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

# కొత్త స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా... స్టేట్‌లో ఎనీ ప్లేస్, ఎనీ స్టోర్

-సరుకుల పంపిణీ వేగవంతం కోసమే...లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు -మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా...రమేష్ డిపోలో కార్డుల పంపిణీ

**గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ రూపంలో అందజేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ మరింత వేగవంతం చేసేందుకై చౌక ధాన్యపు డిపో లోని లబ్ధిదారులకు రీప్లేస్మెంట్ స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం గోరంట్ల పట్టణంలోని 2వ చౌక ధాన్యపు డిపోలో రమేష్ షాపులో మండల కూటమినేతల ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డు ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా ఏ రేషన్ షాపులోనైనా రేషన్ సరుకులు పొందవచ్చని, అవినీతికి తావు లేకుండా డిజిటల్ ట్రాకింగ్ వుంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లభిస్తాయని అలాగే సచివాలయం ద్వారా రేషన్ కార్డులు మార్పులు చేర్పులు దిద్దుబాట్లు చేసుకొనే అవకాశం వుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల చంద్రశేఖర్, నిమ్మల విద్యాధరణి, కన్నారెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, పులేరు నరేష్, ఉత్తమరెడ్డి, మందలపల్లి గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, నరేంద్ర రాయల్, డీలర్ రమేష్, కురుబ మల్లికార్జున, వాల్మీకి సోమశేఖర్, టైలర్ నరసింహ, విఆర్ఓ అశోక్, కమ్మవారిపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలి

ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య

**సోమందేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్

దసరా పండుగను పురస్కరించుకొని ప్రతి ఆలయాల్లో దేవీ నవరాత్రులు జరుగుతున్నాయి, ఇందులో భాగంగా మండల కేంద్రంలో వెలసిన తోట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి, గురువారం మాజీ సర్పంచు, ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య డిసి రత్నమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, నాలుగవ రోజు శ్రీ చౌడేశ్వరి మాతను కూష్మాండ అవతారం లో అలంకరించారు వేద పండితులు, కుష్మాండ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య రత్నమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ వీవర్ డిసి నారాయణస్వామి, ఎంపీటీసీ పూజారి ఈశ్వరయ్య, డి సి లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతో పాటు ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎంపీడీవో వెంకట రంగారావు

**తాడిమర్రి సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**



పరిసరాలను పరిశుభ్రం చేసుకుంటున్న అధికారులు,కార్మికులు



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హరిత

అపరిశుభ్రతను పారద్రోలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎంపీడీవో వెంకట రంగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్నిచేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం సిపాయి మిత్రులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛతను పాటించి రోగాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, ఏ పీ ఓ అనిల్ కుమార్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రిజ్వానా బేగం ,ఫీల్డ్ అసిస్టెంట్ పక్కిరిగాళ్ళ గణేష్, తోపాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి ఉపకరిస్తాయి

**గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

క్రీడలు మానసికంగా శారీరకంగా దృఢత్వం పెంపొందించేందుకు ఉపకరిస్తాయని డీజిల్ ఎలక్ట్రికల్ షెడ్ సీనియర్ డిఎంఇ రమేష్, కమీషనర్ జబ్బార్‌మియా, ఎస్ఐ సురేష్‌బాబు తదితరులు పేర్కొన్నారు. స్థానిక రైల్వే గ్రౌండ్స్‌లో గురువారం గౌతమపురి ఫుట్‌బాల్ అసోసియేషన్, ఆర్డీటి, రైల్వే ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. దివంగత క్రీడాకారులు ప్రేమ్, సూరి మెమోరియల్ టోర్నమెంట్‌లో ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి జట్లు పాల్గొంటున్నాయి. స్నేహితుల పేరిట భారీ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడాన్ని వక్తలు అభినందించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నవీన్, రాజా, గిరిబాబు, డాడీ, ప్రసాద్, హరినాథ్‌రెడ్డి, చిన్న, చాంద్, విజయ్, బాష, తదితరులు పాల్గొన్నారు.




వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

# పర్యావరణాన్ని కాపాడుదాం... భవిష్యత్తుకు భరోసానిద్దాం

- బెల్లాలచెరువు గ్రామం వద్ద ప్రభుత్వ లక్ష్యానికి నాంది
- ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్‌చార్జ్ పిడి శ్రీలక్ష్మి

**గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు వుంటుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం విధిగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు దత్తత తీసుకోవాల్సిన అవసరం వుందని ఇన్‌చార్జ్ పిడి శ్రీలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని బెల్లాలచెరువు గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా సరిహద్దు మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏపిడి శివానందనాయక్ కుమార్, ఎంపిడిఒ కమలాబాయి, ఏపిఒ నాగిరెడ్డి, శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్‌కుమార్, ఉత్తమరెడ్డి, సహకార సంఘం చైర్మన్ బెల్లాలచెరువు చంద్ర, మనోహర్, మూర్తి, నిడిమామిడప్ప, కురుబ మల్లికార్జున, చాకల రామచంద్ర, వేణు, జయరామ్, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్‌నాయుడు, రోహిత్, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పఖ్వాడా, స్వచ్ఛనారి స్వశక్తి పరివార్ కార్యక్రమాలు



పోషకాహార విలువలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గోకులం, పెద్దకమ్మవారిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ భీ, పడాయి భీ, పోషణ పఖ్వాడా, స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, పట్టణ యూ పి హెచ్ సి వైద్యాధికారి భవ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, కుర్కురే లాంటి చిరుతిళ్లు కాకుండా ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలతో తయారైన ఆహారం తినిపించాలనితెలిపారు. బర్ఫీ,ఖర్జూరం, బాదంపప్పు వినియోగం పెంచాలని సూచించారు. ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎత్తు, బరువు కొలిపించి, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం వారి వయసుకి తగిన పెరుగుదల ఉందో లేదో పరిశీలించాలని సూచించారు.వైద్యాధికారి భవ్యమాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉండాలంటే సమతులఆహారం తీసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకొకసారి చేతులు కడుక్కోవడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి అని తెలిపారు. నిల్వ నీరు కారణంగా టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు.కార్యక్రమంలో పోషకాహారం ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించిన అనంతరం వైద్యాధికారి ప్రజలకు ఆరోగ్యపరీక్షలు చేసి తగిన మందులు అందించారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు చంద్రకళ, పరిమళ, సరోజమ్మ, అమృత, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు సులోచన, ఉమ, నర్మదా, జానకి, శాంతి పాల్గొన్నారు.



మహిళలకు స్వచ్ఛత పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఐఈసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ అవగాహన



గ్రామంలో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై ఐఈసి వాహనం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోని హామీదాల గొంది గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ సత్య సాయి జిల్లా , ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఐఇసిబిఎఎన్, ను , స్థానిక అమిదలగొంది గ్రామంలో ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్, పై చిత్ర ప్రదర్శన రూపంలో ,రిస్క్ అసెస్మెంట్ టూల్స్ ( క్యూఆర్ కోడ్ ) పై హై రిస్క్ గ్రూప్, పొలిటికల్ లీడర్స్, ఎస్ హెచ్ జి, గ్రూప్ లీడర్స్ , అంగన్వాడీ , ఆశా మరియు గ్రామప్రజలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన ఐఇసి విఏఎన్, ద్వారా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి ,మందులు,ఏ పీ ఎస్ ఏ సి ఎస్, ఏ పి పి,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ బదరీష్, మడకశిర ఏరియా హాస్పిటల్ ఎస్ ఏ ఐ సి టి సి, కౌన్సిలర్ శ్రీ నరసింహులు, ఫోర్డ్ మహాలింగప్ప ,ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ అశ్వత్థ నారాయణ, పొలిటికల్ లీడర్ల మంజునాథ్, అంగన్వాడీ, హై రిస్క్ గ్రూప్స్, సచివాలయ సిబ్బంది , ఆశా, అంగన్వాడీ, ఎస్ ఎస్ జి, గ్రూప్ లీడర్స్ మరియు గ్రామ ప్రజలు, ఓ ఆర్ డబ్ల్యు ఎస్, లలిత, పి ఈ,లు పాల్గొన్నారు.

